

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం
పవర్
అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 295 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 09-05-2025 | పేజీలు : 6


# ప్రజల సంతృప్తే ప్రధానం

- రేషన్, దీపం-2, ధాన్యం సేకరణలోఅవకతవకలకు ఆస్కారం ఉండొద్దు
- 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కొత్త కార్డులకు దరఖాస్తుల స్వీకరణ
- పౌరసరఫరాల శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, మే 8 (జనస్వరం) : రాష్ట్రంలో ఎక్కడా రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. రేషన్ సరుకులు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రైతుల నుంచి ధాన్యం సేకరణలో ఎక్కడా అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రజాపంపిణీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలన్నారు. మొత్తంగా ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా సేవలందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరుపై సీఎం చంద్రబాబు గురువారం సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డుల్లో పేర్లు నమోదైనప్పటికీ జీఎసడబ్ల్యూఎస్ డేటాలో లేని 79,173 మంది వివరాలపై పరిశీలన చేసి, సరిచేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త రేషన్‌కార్డుల జారీ, ఇతర సేవల కోసం ఈనెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా దరఖాస్తులు స్వీకరించి, సకాలంలో పారదర్శకంగా సేవలందించాలని సూచించారు. కాగా, 'రాష్ట్రంలో ప్రస్తుతం 1,46,21,223 రైస్ కార్డులు ఉండగా.. అందులో 4,24,59,028 మంది సభ్యులున్నారు. వీరిలో ఇప్పటి వరకు 3.94 కోట్ల మంది మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారు. ఇంకా 23 లక్షల మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంది' అని అధికారులు సీఎంకు వివరించారు. గడచిన ఖరీఫ్ సీజన్‌లో 35.94 లక్షల టన్నులు, రబీలో 14.28 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించామని పౌరసరఫరాల అధికారులు సీఎంకు తెలిపారు. సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, అధికారులు పాల్గొన్నారు

## ఏపీలో ఎల్జీ అడుగు

(లోపలి పేజీలో)



## రాజధానిలోకి మరో నాలుగు గ్రామాలు

- ఎన్టీఆర్ జిల్లా నుంచి ఎంపిక..
- స్పోర్ట్స్ సిటీ కోసం నిర్ణయం
- భూములివ్వడానికి రైతుల ఆమోదం




**విజయవాడ, మే 8 (జనస్వరం) :** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం వేగంగా అడుగులు పడుతున్నాయి. కృష్ణానదిని ఆనుకుని ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకువచ్చేందుకు నిర్ణయించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని త్రిలోచనాపురం, మూలపాడు, కొటికలపూడి, జమీమాచవరం గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల పరిధిలో భూములను భూ సమీకరణ విధానంలో తీసుకునేందుకు వీలుగా గురువారం గ్రామసభలను నిర్వహించారు. నాలుగు గ్రామాల్లోని గ్రామసభల్లో రైతులు భూములు ఇవ్వటానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ సిటీ కోసం ఇంతకుముందు కృష్ణానదిలో ఉన్న చినలంక, పెదలంక దీవులను పరిశీలించారు. ఇవి వరదకు మునిగిపోయే అవకాశం ఉండటంతో వాటిని వద్దనుకున్నారు. వీటికి సమీపంలోనే ఉన్న నాలుగు గ్రామాలను ఎంపిక చేశారు. మూలపాడులో ఇప్పటికే రెండు క్రికెట్ స్టేడియాలు ఉన్నాయి. ఈ ప్రాంతం స్పోర్ట్స్ సిటీకి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మూలపాడు నుంచే అమరావతికి గ్రాండ్ ఎంట్రన్స్‌వే ఏర్పాటు చేయాలని, కృష్ణానది మీదుగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలనే ప్రతిపాదనలు ఉన్న నేపథ్యంలో ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నట్లు సమాచారం. మూలపాడులోనే అంతర్జాతీయ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా ఉన్నట్టుగా తెలిసింది.






## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 09 మే 2025,
తిథి : శుద్ధ ద్వాదశి (మ.03:00వ.కు),
నక్షత్రం : హస్త (10తా తె.00:10వ.కు)
బ్రహ్మ ముహూర్తం : తె.04:07ల తె.04:55
రాహుకాలం : ఉ.10:29ల మ.12:04,
యమగండం : మ.03:15ల సా.04:50,
వర్జ్యకాలం : ఉ.05:34ల ఉ.08:35

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 09 మే 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:38
సూర్యోదయం : ఉదయం గం. 05:53
జొహార్ : మధ్యాహ్నం గం. 12:17
అసర్ : సాయంత్రం గం. 03:30
మగ్రిబ్ : సాయంత్రం గం. 06:39
ఇషా : రాత్రి గం. 07:55







# న్యాయవ్యవస్థ పవర్ - జగన్‌కూ తెలియాల్సిన సమయం!



గాలి జనార్ధన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష పడటంపై తాడేపల్లి ప్యాలెస్ లేదా బెంగళూరు ప్యాలెస్‌లో ఎలాంటి వాతావరణం క్రియేట్ చేసి ఉంటుందని చెప్పడం కష్టం. గాలి జనార్ధన్ రెడ్డి ఎవరో తనకు తెలియదని గతంలో జగన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఎవరో అనామకుడు.. గనులు దోచేసుకుని జైలుకెళ్లాడని.. అనుకున్నట్లుగా కనిపించాలని జగన్ రెడ్డితో పాటు ఆయన బ్యాచ్ సైలెంటుగా ఉన్నారు. వైసీపీ మీడియాలోనూ ఆ వార్తకు ప్రాధాన్యం ఇవ్వలేదు.

**జైలు భయంతో పాదయాత్ర ప్రకటన :**

నిజానికి ఆ తీర్పు ఇచ్చిన ప్రకంపనలు తాడేపల్లిలో గట్టిగానే తగిలాయి. అందుకే 2027లో పాదయాత్ర చేస్తా అంటూ హడావుడిగా సమావేశం పెట్టి ప్రకటించారు. తర్వాత ఎప్పుడైనా తీర్పులు వస్తే తాను ప్రజల్లోకి వస్తానని చెప్పి, పాదయాత్ర చేస్తానన్న భయంతో కుట్రలు చేసి జైల్లో పెట్టించారని చెప్పుకోవడానికి ఇప్పుడే పునాది వేసుకున్నారన్న మాట. జగన్ రెడ్డి శవాలతో రాజకీయం చేయాలని తండ్రి చనిపోయిన రోజే ఎలా ప్లాన్ చేసుకున్నారో గుర్తు చేసుకుంటే.. ఆయన తర్వాత జరగబోయే రాజకీయాలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో సులువుగానే అర్థం చేసుకోవచ్చు.

**న్యాయవ్యవస్థను ఎప్పుడూ గౌరవించని లీడర్ :**

న్యాయవ్యవస్థపై ఎవరికైనా అత్యున్నత నమ్మకం ఉంటుంది. ఉండాలి కూడా. కానీ జగన్ రెడ్డి మాత్రం న్యాయవ్యవస్థతో మొదటి నుంచి ఆడుకుంటున్నారు. ఎంతగా ఉంటే కాబోయే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద తప్పుడు ఆరోపణలతో లేఖలు రాయడం దగ్గర నుంచి వారి కుటుంబసభ్యులపై తప్పుడు కేసులు పెట్టడం వరకూ చాలా చేశారు. ఆ స్థాయి జడ్జిపైనే అలా

## ఎడిటోరియల్

చేస్తే ఇక కింది స్థాయి వారిని వదులుతారా?. సోషల్ మీడియాలో నరికేస్తాం అనే బెదిరింపుల వరకూ అన్నీ చేశారు. ఆ వ్యవస్థపై జగన్ రెడ్డి చేసిన దుర్మార్గాలు బయటకు తెలిసింది చాలా తక్కువ. వ్యవస్థలో ఉన్న వారికి తెలిసిందే ఎక్కువ.

**ఎప్పటికైనా శిక్ష తప్పదు - అదే చరిత్ర చెప్పిన సత్యం :**

రాజకీయాల్లో ఉన్నంత మాత్రాన వ్యవస్థల్ని కంట్రోల్ చేయవచ్చని అనుకుంటే అంతకు మించిన తప్పిదం మరొకటి ఉండదు. కానీ ఆ తప్పును జగన్ రెడ్డి చేసేశాడు. ఏదో చేయాలనుకున్నాడు. ఓ క్రిమినల్ తమతో ఆడుకుంటే.. న్యాయవ్యవస్థ మాత్రం చూస్తూ ఊరుకుంటుందా?. చట్టం, న్యాయం ప్రకారమే కొరడా ఝుళిపిస్తుంది. ఆ సమయం దగ్గరకు వస్తోంది. జగన్ రెడ్డికీ అర్థమయింది. అందుకే మళ్లీ తనదైన బురద రాజకీయాలు ప్రారంభించారు.



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

## పారిచర్ల మహర్నకు జనసేన సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పరామర్శ



**సర్వేపల్లి, మే 8 (జనస్వరం) :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మనుబోలు మండలం గ్రామపంచాయతీలో నివాసముంటున్న పారిచర్ల కిషోర్ కుటుంబాన్ని పరామర్శించారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న మూడు సంవత్సరాల చిన్నారి పారిచర్ల మహర్నను సందర్శించి కుటుంబానికి ధైర్యాన్ని నూరిపోశారు. ఆ చిన్నారి చికిత్సకు అవసరమైన వైద్య ఖర్చులు భరించలేక బాధపడుతున్న తల్లిదండ్రులను సురేష్ నాయుడు ఆదుకున్నారు. జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహర్నకు ఉచిత వైద్యసహాయం అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. "ప్రతి పేదవాడికి విద్య, వైద్యం ఉచితంగా అందితే కుటుంబాల భవిష్యత్తు వెలుగుంటుంది. వైద్యానికి డబ్బుల్లేక ప్రాణాలు కోల్పోయే దుస్థితి ఇక పునరావృతం కాకూడదు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటాం," అని బొబ్బేపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండల నాయకులు కంటే సుధాకర్, స్థానిక నాయకులు శరత్ బాబు, అశోక్, రాజా, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. మహర్న కుటుంబానికి సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## జనసేన క్రియాశీలక సభ్యులకు సభ్యత్వ కార్డుల పంపిణీ



**విజయవాడ, మే 8 (జనస్వరం) :** స్థానిక పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్‌లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసిన సభ్యులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులకు జనసేన క్రియాశీలక సభ్యత్వ ఐడీ కార్డులు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పంపిన ప్రత్యేక సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ జనసేన అధ్యక్షుడు ప్రదీప్ రాజు నేతృత్వం వహించారు. జనసేన నాయకులు సుమన్ నాయక్, శీను, జ్యోతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సభ్యులకు అభినందనలు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా సాగుతున్నందుకు నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి క్రియాశీలక సభ్యుడు కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## వేంపల్లిలో రోడ్డెక్కిన కార్మికులు..

### వేతనాలు చెల్లించాలంటూ నిరసన



**పులివెందుల, మే 8 (జనస్వరం) :** నియోజకవర్గంలోని వేంపల్లిలో కార్మికులు రోడ్డెక్కారు. తమకు వేతనాలు చెల్లించాలంటూ గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట వారందరూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు నెలలుగా తమకు వేతనాలు చెల్లించలేదన్నారు. వేతనాలు చెల్లించని కారణంగా కుటుంబ పోషణ భారమవుతోందని తెలిపారు. ఇదిగో అదిగో అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఐదు నెలలుగా ఇంతవరకు పైసా కూడా చెల్లించలేదని ఆరోపించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తమ పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికే పూట గడవని రోజులు కూడా గడిపామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు జోక్యం చేసుకున్నా అధికార యంత్రాంగంలో చలనం లేదని వారు పేర్కొన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని లేదంటే నిరవధిక సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు.

## దెందులూరు అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి

- **వ్యవసాయ, ఉద్యాన తదితర శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన పర్చండి**
- **కొల్లేరు ప్రజల విషయంలో మానవతా ధృక్పధంతో చూడాలి**
- **అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**
- **పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.**



**ఏలూరు, మే 8 (జనస్వరం) :** దెందులూరు నియోజకవర్గ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌లు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన దెందులూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, పిఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్, రెవిన్యూ, తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సుధీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు అభివృద్ధిపై లేవనెత్తిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ అందుకు సంబంధించిన పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎంపీ ల్యాడ్స్‌కు సంబంధించి 2014-19 చేపట్టిన పనులకు సంబంధించిన వివరాలు, 2019-24 సంబంధించిన పనులు వివరాలపై సమీక్షిస్తూ పనులు చేపట్టి అసంపూర్తిగా మిగిలిన పనులను చేపట్టేందుకు ప్రతిపాధనలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొల్లేరు రైతులు విషయంలో మానవతా ధృక్పధంతో అటవీశాఖ అధికారులు వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బంది పడే ఏచర్యలను చేపట్టవద్దని సూచించారు. కొల్లేరుకు సంబంధించి ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకురావాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. దెందులూరు అభివృద్ధికి అన్ని విధాలా తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో నియోజవర్గ అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలకు తోడు మరిన్ని అభివృద్ధి పనులు జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. జనుము, జీలుగ విత్తనాలు సరఫరాను ఎక్కువ మొత్తంలో చేపట్టి సంబంధిత వివరాలు రైతు సేవాకేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్, తదితర సౌకర్యాలు కల్పిస్తే దెందులూరు, పెదవేగి మండలాల్లో 90 శాతం మంది రైతులు ఆయిల్ పామ్ పంట వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను కరపత్రాల ద్వారా అవగాహన పర్చాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు నియోజకవర్గం నాలుగు మండలాల్లో 5 వేల ఎకరాల చొప్పున డెమో ప్లాట్లు వేసేందుకు భూమి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ దిశగా ఒక మోడల్‌గా ప్రకృతి వ్యవసాయాన్ని దెందులూరులో తీసుకురావాలని సూచించారు. మత్స్యశాఖకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చే పథకాలపై విస్తృతంగా అవగాహన పరచాలన్నారు. కొత్త సొసైటీలు ఏర్పాటుచేసి ఎస్సీ, ఎస్టీలకు చెరువులు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటే వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. పెదవేగి మండలంలో దుగ్గిరాల, వంగూరు, దొండపాడు, పినకడిమి, జానంపేట, తదితర గ్రామాల్లో సుమారు 23 ఎకరాలు ఇరిగేషన్ స్థలం ఖాళీగా ఉందని, అందుకు సంబంధించి ఎన్ఓసి సంబంధిత శాఖ ఇస్తే సీసీఎల్ఎకు ప్రతిపాధనలు పంపి ఇళ్ల స్థలాలకు అవసరమైన భూమిని సమకూర్చే అవకాశం ఉందన్నారు. ఈ దిశగా అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. నియోజకవర్గంలో మార్గంలేని స్మశానవాటికలకు స్థలం గుర్తించి జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. గుండుగొలను నుంచి ఏలూరు గోదావరి కాలువ చివరి వరకు కొంతమేర పూడికతీసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చినుకులు పడుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ధాన్యం కాపాడుకునేందుకు అన్ని రైతు సేవాకేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయితీరాజ్ పరిధిలో చేపట్టి అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, వివో, జిపి తదితర పనుల తీరు నివేదికను అందజేయాలని కోరారు. బీసీ కార్పోరేషన్ ద్వారా లబ్దిదారులకు అందించవలసిన వివిధ ఉపకరణాల విషయంపై తీసుకున్న చర్యలను విచారణ చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్లపై ఆక్రమణలు తొలగించిన చోట వెంటనే విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలన్నారు. పెదపాడు సబ్ స్టేషన్ సంబంధించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. రొయ్యిలు, చేపల చెరువులకు విద్యుత్ బిల్లుల విషయంలో ఇబ్బంది పెట్టకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న ఇళ్ల స్థలాల లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానివి, ప్రారంభమైనవి లబ్దిదారుల జాబితాలు తయారు చేసి గ్రామ పంచాయితీల్లో ప్రదర్శించాలని సూచించారు. 2014-19 మధ్య ఇళ్లు మంజూరై పేమెంట్ జరగని ఇళ్లకు సంబంధించి నిధులు చెల్లింపుపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన, తదితర శాఖల ద్వారా అమలవుతున్న ఆయా పథకాల వివరాలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జనుము, జీలుగ గ్రీన్ మెన్యూరే సంబంధించి 10 వేల మెట్రిక్ టన్నులు కేటాయించగా ఇప్పటికే 4వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు అందాయని మిగిలినవి కూడా వారం రోజుల లోపు రానున్నాయన్నారు. దెందులూరు నియోజకవర్గంలో 1800 హెక్టార్లలో ఉద్యాన పంటల విస్తరణకు లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ పంట విస్తీరణకు రైతుల్లో అవగాహన కలిగించేందుకు వర్క షాప్ నిర్వహించాలని ఉద్యాన, ఎపిఎంఐపి, డ్వామా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు జిల్లాలో చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, సీపీఓ వాసుదేవరావు, డీఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, జెడ్పీ సిఇఓ కె.భీమేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, పశుసంవర్ధకశాఖ జేడీ గోవిందరాజులు, ఏపీఎంఐపీ పీడీ రవికుమార్, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి సత్యనారాయణ, డ్వామా పీడీ కె.వి. సుబ్బారావు, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ పి.రాజు, డీఈఓ ఎం.వెంకటలక్ష్మమ్మ, పరిశ్రమలకేంద్రం జిల్లా మేనేజరు సుబ్రహ్మణ్యేశ్వరరావు, డీసీఓ శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరామమూర్తి, బీసీ కార్పోరేషన్ ఈడీ ఎన్.పుష్పలత, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ ఎం.ముక్కంటి, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, ఇరిగేషన్ అధికారులతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హనుమాన్ కర్రసాము శిక్షణ శిబిరం ప్రారంభం



**ఏలూరు, మే 8 (జనస్వరం) :** స్థానిక శాంతినగర్ 9వ రోడ్డు చివర హనుమాన్ కర్రసాము శిక్షణ శిబిరం కమిటీ ఆధ్వర్యంలో వేసవి సెలవులను పురస్కరించుకొని చిన్నారులకు ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 35 రోజులపాటు పిల్లలకు కర్రసాము విద్యతో పాటు సూర్య నమస్కారాల శిక్షణను ఉచితంగా అందిస్తున్నారు. శిబిరాన్ని ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు సందర్శించి శిబిరంలో శిక్షణ తీసుకుంటున్న చిన్నారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బాల బాలికల మనోధైర్యం, మనోవికాసానికి ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయి. స్వీయ రక్షణకు కావాల్సిన శారీరక ధృఢత్వాన్ని చిన్న వయసులోనే అలవరచుకోవడం ఎంతో అవసరం. ఇటువంటి కార్యక్రమాలు సనాతనీయ విలువలను కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి," అని అన్నారు. రెడ్డి అప్పల నాయుడు చిన్నారులకు నిష్కల్మషంగా శిక్షణ అందిస్తున్న శిబిరం అధ్యక్షుడు రెడ్డి చిన్న వెంకన్నకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బాలబాలికలు, యువతులు తమ వేసవి సెలవులను ఫలప్రదంగా గడిపేందుకు ఈ శిక్షణ శిబిరం గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీరంకి పండు, కొండేటి రమేష్, హనుమాన్ కర్రసాము సభ్యులు ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, భోంస్లే ప్రశాంత్, బంగారు నాయుడు, మాధవ్, ఉమా, కర్రీ వర్ధన్, వీరబాబు, పవన్, సౌజన్య, మయూరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు.

## విజయవంతంగా టీడీపీ శిక్షణ తరగతులు



**మంగళగిరి, మే 8 (జనస్వరం) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు విజయంతంగా ముగిసింది. పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన ఈ కార్యక్రమం ఒక నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకొని రాజకీయ శిక్షణ అందజేశారు. ప్రజా సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధికి టీడీపీ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా టీడీపీ నిర్మాణం, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, పార్టీ చరిత్ర, ప్రజా పోరాటాలు, విజన్ 2047, లీడర్ షిప్ అండ్ గుడ్ గవర్నెన్స్, సోషల్ మీడియా ప్రధాన్యతలు, తదితర అంశాలపై పార్టీ నాయకులకు శిక్షణ ఇచ్చారు. అలాగే పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకొని వెళ్లేలా ఈ రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. నియోజకవర్గాల వారిగా నాయకుల అభిప్రాయాలు, సూచనలను తీసుకొని మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యల తీసుకుంది. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు అన్ని నియోజకవర్గాలకి నిర్వహించే విధంగా తెలుగుదేశం పార్టీ ఈ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖపై జగన్‌వి తప్పుడు ప్రచారాలు

- వైసీపీ ప్రభుత్వంలో యూనిట్ రూ.9.30 కి కొనుగోలు
- యాక్సిస్ ఒప్పందంతో రైతులకు ఉపాధి, యువతకు ఉద్యోగాలు
- గత ప్రభుత్వ ఐదేళ్లలో తొమ్మిదిసార్లు పెంచిన విద్యుత్ ఛార్జీలు
- వైసీపీ హయాంలో రూ.1.29 లక్షల కోట్ల రుణ భారం
- అవినీతి సొమ్ముతో ఏర్పడ్డవే సాక్షి పేపర్, వైసీపీ
- ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు పదే పదే తప్పుడు రాతలు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**తాడేపల్లి, మే 8 (జనస్వరం) :** విద్యుత్ శాఖ పై వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసేవన్నీ తప్పుడు ప్రచారాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి గురువారం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. యాక్సిస్, బ్రూక్ ఫీల్డ్ కంపెనీతో కూటమి ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలపై అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేసిన సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో సెకీ నుంచి రూ.2.49 కి విద్యుత్ కొనుగోలు చేసామనేది పచ్చి అబద్ధమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ట్రాన్స్మిషన్ లాసెస్, ఇతర ఖర్చులన్నీ కలిపితే రూ.5 పైనే ఖర్చు చేయాల్సి వస్తుందని మంత్రి వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అత్యధిక విద్యుత్ వినియోగం జరిగే సమయంలో ఒత్తిడిని తట్టుకునేందుకు, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ అందించేందుకు యాక్సిస్ బ్రూక్ ఫీల్డ్ ఒప్పందాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలతో రాయలసీమ ప్రాంతంలో 400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఈ ఒప్పందం ద్వారా పీక్ అవర్స్ లో కూడా యూనిట్ రూ.4.60కే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి హయాంలో 2022లో రూ.5.12కు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే.. మా ప్రభుత్వం యూనిట్ విద్యుత్‌ను రూ.4.60కి తగ్గించి ఒప్పందం చేసుకున్నామని వివరించారు. 1,700 ఎకరాలను రైతుల నుంచి తీసుకుని వారికి ఏడాదికి రూ.31,000 కౌలు అందిస్తున్నామని అన్నారు. అంతేగాక రాష్ట్రానికి యాక్సిస్ ఎనర్జీ నుంచి 9 శాతం జీఎస్టీ రూపంలో ఆదాయం లభిస్తుందన్నారు. యాక్సిస్ ఎనర్జీ తన పెట్టుబడులను ఏపీలో పెట్టిందని దీని ద్వారా.. విద్యుత్ కొనుగోళ్లు చేస్తుండటం వల్ల ట్రాన్స్మిషన్ లాస్ లు లాంటివి ఉండవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇటువంటి ఒప్పందాల ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గించి ప్రజలపై భారం లేకుండా చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని మంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారుల్ని తరిమికొట్టిన చరిత్ర జగన్ ది అయితే, పెట్టుబడులు ఆహ్వానించి రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తూ ఉపాధి కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని మంత్రి గొట్టిపాటి కొనియాడారు.

**షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో దోపిడీ... :**
రాష్ట్రం విడిపోయిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మిగులు విద్యుత్‌గా మార్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీకి అప్పగిస్తే.. 2019 - 2024 వరకు విద్యుత్ రంగాన్ని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్ పేరుతో ఒక్క సంవత్సరంలోనే రూ.10,000 కోట్లు ఖర్చు చేసి.. ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎఫ్.పీ.పీ.ఐ ఛార్జీల పేరిట వేసిన రూ.20,000 కోట్ల విద్యుత్ భారం ప్రస్తుతం ప్రజలపై పడిందన్నారు. దీనిని కూడా కూటమి ప్రభుత్వం వేసిందని అసత్య ప్రచారం చేస్తూ.. బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటన్నింటిపైనా అసెంబ్లీ సాక్షిగా కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

**కూటమి హయాంలో ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీ పెంచలేదు :**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీ పెంచలేదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇకపై పెంచకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2022 నవంబర్ లో కేవలం సోలార్ విద్యుత్‌ను రూ.5.12కి యూనిట్ కొనుగోలు చేసేలా వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇదే ఒప్పందం ద్వారా సోలార్, విండ్, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ను యూనిట్ కు రూ. 4.60 కు పీక్ అవర్స్ లో సరఫరా చేసేలా కొనుగోలు ఒప్పందం చేసుకున్నామన్నారు. పీక్ అవర్స్‌లో (అత్యధిక వినియోగ సమయం) కూటమి ప్రభుత్వం రూ.4.60కు కొనుగోలు చేస్తున్న యూనిట్ ను వైసీపీ ప్రభుత్వం రూ.9.30కు కొనుగోలు చేసిందని మంత్రి వెల్లడించారు. ఇటువంటి నిర్ణయాలతో ప్రజల నెత్తిన ఐదేళ్లలోనే సుమారు రూ.1.29 లక్షల కోట్ల భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రాజస్థాన్ సెకీతో చేసుకున్న ఒప్పందంతో డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలు సర్వనాశనం అయ్యాయని తెలిపారు.

**అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ మీడియాతో కూటమిపై నిందలు :**
అవినీతి సొమ్ముతో ఏర్పడ్డ సాక్షి మీడియాను అడ్డం పెట్టుకుని జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై నిందలు వేస్తూ... విష ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. జగన్ అవినీతి చర్యలు, అనాలోచిన నిర్ణయాలతో తీవ్రంగా నష్టపోయిన విద్యుత్ రంగాన్ని మరలా గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలూ చేపడుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే రాళ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం చేసే మంచి పనులపై... జగన్ అండ్ కో చేసే అసత్య ప్రచారాలపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఏదేమైనా అత్యధిక వినియోగ సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేసేందుకు, రాష్ట్రంలో రైతులు, యువతకు లబ్ధి కలిగించేందుకు విద్యుత్ ఒప్పందాలను చేసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

## వేసవి దుక్కులు - రైతులకు బహుళ ప్రయోజనాలు



**పులివెందుల, మే 8 (జనస్వరం) :** అదిగో ఇదిగో అంటుండగానే ఏడాది పూర్తి చేసుకుని వేసవిలోకి వచ్చేసాం. ఇదివరకు పండుగలు పర్వదినాలు, జాతరలు తిరునాళ్లు పూర్తి చేసుకున్న రైతులు కాస్త విరామంగా ఉన్నారు. వేసవి కూడా దాదాపు 50 శాతం పూర్తయింది. వేసవి పూర్తయ్యేలోపు కాసిన్ని చినుకులు రాలితే రైతులు వ్యవసాయంపై దృష్టి సారిస్తారు. ముఖ్యంగా సేద్యాలవైపు మొగ్గు చూపుతారు. ఈ వేసవి కాలపు దుక్కులు రైతులకు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. ఏడాది పొడవునా పండించే పంటలకు అణువుగా ఉంటాయని రైతులు చెబుతున్నారు. ఈ వేసవి దుక్కుల గురించి ఒక్కసారి అవలోకన చేసుకుందాం వేసవి అనంతరం వర్షాకాలం రానుంది. ఈ సమయంలో పంట వేసే ముందు వేసవి దుక్కులను దున్నుకోవాలి. దీనివల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. భూమిని మన్నటం వల్ల తొలకరి చినుకులు రాగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. లోతు దుక్కుల వల్ల భూమిపై పొరలు కిందికి, కింది పొరలుపైకి తిరగబడి నేల సారథంతంగా మారుతుంది. దీంతో భూమిలో తేమశాతం పెరిగి, భూసార అభివృద్ధి, పురుగులు, తెగుళ్ల యాజ మాన్యం, కలుపు మొక్కల నివారణ తదితర ప్రయోజనాలు లభిస్తాయి. దుక్కులు లోతుగా, వాలురు అడ్డంగా దున్నుకోవాలి వాలుకు అడ్డంగా దుసుకోవడం వల్ల వర్షపునీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి. దీంతోపాటు భూమి ఎక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీని ప్రభావంతో పంట దిగుబడి మీద కేంద్రీకృతనువుతుంది. వేసవి దుక్కులు దున్ని ముందు పొలంలో గొర్రెలను, పశువుల మందలు తోలటంవల్ల అవి విసర్జించే పదార్థం తయారవుతుంది. ఇది భూసార వృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. వేసవి దుక్కులు దున్నే ముందు పశువు వెంట పోగు, కంపోస్టు ఎరువు, చెరువులోని మట్టని వెదజల్లాలి. దీనివల్ల నేలలు సారవంతమై పంట దిగుబడి పెరుగుతుంది. దీంతో పాటు తేమ శాతం పెరుగుతుంది. సాధారణంగా రైతులు పంట చేతికందగానే పంటల నుంచి వచ్చే ఎండు ఆరులు, చెత్త, చెదారం కాల్చివేయవద్దు. అవకాశం ఉంటే లోతు దుక్కులు దున్నడం వల్ల చెత్తచెదారం, ఎండు అరులు నేల పొరల్లో కలిసిపోతాయి. ఇవి ఎరుపుగా మారి భూసారం పెరుగు తుంది. సీజనకు ముందుగానే వేసవి దుక్కులను తయారు చేసుకోవాలి, దీనివల్ల రైతు లకు అనేర ప్రయోజ నాలు కలుగుతాయి. ముఖ్యంగా భూమిలో తేమ శాతం పెరుగుతుంది అలాగే భూసారం పెరుగుతుంది. అధిక ఉష్ణోగ్రతకు గురై వ్యాధి కలుగజేసే శక్తిని కోల్పోతాయి. వేసవి దుక్కులతో కలుపు నిర్మూలన వేసవి దుక్కులను కలుపు నివారణకు తయారుచేసుకోకపోతే అదనపు భారం పడుతుంది. పంటలేని సమయంలో కలుపు మొక్కలు పెరుగుతాయి. ఈ మొక్కలు నేలలోని నీరు, పోష కాలను గ్రహించి పంట దిగుబడిని తగ్గిస్తాయి. అలాగే అనేక రకాల పురుగులకు, శిలీంధ్రాలకు ఆశ్రయాన్ని కల్పించలం ద్వారా పరోక్షంగా పంట నష్టానికి కారణమవుతాయి. కాబట్టి వేసవి లోతుదుక్కుల వల్ల లోతుకు పాతుకు పోయిన కలుపు మొక్కలు వాటి విత్తనాలు నేలపై పొదల్లోకి చేరటం వల్ల అధిక ఉష్ణోగ్రతకు గురై నశిస్తాయి. దీనివల్ల తదుపరి పంటలో కలుపుతాకిడి తక్కువగా ఉంటుంది. రైతుకు కూలీల ఖర్చులు కూడా అవకాశం ఉంటుంది.

## కిషోర్ బాలికల రక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం

**ఐసీడీఎస్ అదనపు ప్రాజెక్టు అధికారిణి రామలక్ష్మి**






**చింతపల్లి, మే 8 (జనస్వరం) :** వేసవి సెలవుల నేపథ్యంలో స్వగ్రామాలకు వచ్చి స్వేచ్ఛగా గడిపే కిషోర్ బాలికల రక్షణపై తల్లిదండ్రులు, సమాజం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఐసీడీఎస్ అదనపు ప్రాజెక్ట్ అధికారిణి ఎం.రామలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మండలంలో మల్లవరం, కృష్ణాపురం అంగ న్వాడి కేంద్రాల పరిధిలో కిషోర్ వికాసం అవగాహన నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి వివరించారు. బాలికలు ఎక్కడికైనా బయటికి వెళ్లేటప్పుడు తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి కావాలని, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదేనని ఆమె స్పష్టం చేశారు. బాలికలు విద్యా, ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు పూర్తి భాగస్వామ్యంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు విజయ కుమారి, గౌరీ, గౌహరున్నీషా, అంగన్వాడి కార్యకర్తలు చిలకమ్మా, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రధాని మోడీ పంతం

**ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మే 8 (జనస్వరం) :** ఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోడీ పంతమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం స్థానిక రావులమ్మ నగర్ లోని పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాక్ ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ పేరిట చేసిన దాడులను స్వాగతించారు. ఆపరేషన్ సిందూర్ విజయంతో భారతదేశ సైనికుల సత్తా ప్రపంచానికి మరోసారి తెలిసిందన్నారు. టెర్రరిస్టు స్థావరాలపై మన దేశ సైనికులు చేసిన దాడి దృశ్యాలను ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం కోసం మోడీ అనుసరిస్తున్న విధానాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సింధూర్ దాడులతో ఉగ్రవాదులకు భారత్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఉగ్రవాదం ఏ స్థాయిలో ఉన్న అణచివేసేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. పహల్గాం కిరాతక దాడి దేశ ప్రజలను కలచివేసిందని, కిరాతక ఉగ్రవాదులను అణచివేసే దిశగా ప్రభుత్వం దాడులు నిర్వహించటం అభినందనీయమన్నారు. అమాయకులపై దాడి చేసిన ఉగ్రవాదులను, అంతమెందించేలా భారత్ చేసిన దాడులకు ప్రపంచ దేశాలన్నీ మద్దతు తెలపటం, దేశానికే గర్వకారణమన్నారు. సాధారణ పౌరులకు హాని కలిగించకుండా దాడులు చేసి ముష్కరులకు సరైన సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలపై ప్రజలకు హాని కలగకుండా ఖచ్చితమైన ప్రాంతాల్లో దాడులు చేయడం మన దేశ టెక్నాలజీ, శక్తి సామర్థ్యాలు ప్రపంచ దేశాలకు తెలిశాయని అన్నారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అంతర్గత కలహాలు సృష్టించాలని ప్రయత్నించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను భారత ప్రజలు కుల మతాలకతీతంగా సమైక్యంగా ఆపరేషన్ సింధూరతో తిప్పి కొట్టారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీనుమణి బాబు, అన్నవరం రిటైర్డ్ పీఆర్ఓ తులా రాము, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, బండారు నాని తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో కుంభవృష్టి వర్షం

**రహదారులు జలమయం, రాకపోకలకు అంతరాయం**




**చింతపల్లి, మే 8 (జనస్వరం) :** మండల కేంద్రాన్ని గురువారం మధ్యాహ్నం అప్రత్యక్షంగా మబ్బులు కమ్ముకున్న తరువాత కొద్దిసేపటికే భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులు, కొన్ని చోట్ల పిడుగులు సంభవించడంతో స్థానికులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. దాదాపు గంటపాటు కురిసిన ఈ కుంభవృష్టి వర్షం కారణంగా చింతపల్లి, అంతర్ల, చౌడుపల్లి, లోతుగడ్డ జంక్షన్ జలమయం అయింది. ప్రధాన రహదారులు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. ఈ నేపథ్యంలో ద్విచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు, ఇతర చిన్న వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చాలా మంది వాహనదారులు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నారు. వ్యాపార సంస్థల ముందు నీరు నిలవడంతో కస్టమర్ల సంఖ్య తక్కువగా కనిపించింది. కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. వేసవిలో ఎండలతో అలవాటుపడిన స్థానికులకు ఈ ఆకస్మిక వర్షం ఒక్కసారిగా షాక్ ఇచ్చినట్లయింది. ప్రజలు వర్షం తగ్గే వరకు దుకాణాల వరండాల్లో తలదాచుకుంటూ గడిపారు. పల్లె ప్రాంతాల నుంచి చింతపల్లి వచ్చే మార్గాల్లో వరద నీరు ప్రవహించడంతో గ్రామీణ ప్రాంతాలవారు చింతపల్లి చేరేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంతవరకూ ఎలాంటి ప్రాణహానిపై సమాచారం అందకపోయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక విపత్తు నిర్వహణ శాఖ అధికారులు హెచ్చరించారు.

## హైదరాబాద్ మెట్రో బుక్‌ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ

- పోస్టర్‌ను ఆవిష్కరించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ
- ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు పుస్తక ప్రదర్శన
- పుస్తకప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపు




**శేరిలింగంపల్లి, మే 8 (జనస్వరం) :** సమాజంలో పుస్తకాల పట్ల అవగాహన పెంచాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్‌లలో లీనమైపోయే సంస్కృతికి ప్రజలు అలవాటు పడిపోయారని, ఇటువంటి సందర్భంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ముందుకు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా పుస్తక ప్రదర్శ కార్యక్రమాలను బ్రహ్మాండంగా నడిపిస్తుందని తెలిపారు. ఈ నెల 16 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెట్రో బుక్ ఫెయిర్ జరగనుందన్నారు. హైదరాబాద్‌లో జరిగే మెట్రో బుక్ ఫెయిర్‌ను పుస్తకప్రియులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బుక్ ఫెయిర్‌లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, అంతేకాకుండా, పుస్తకాల పట్ల అవగాహన అనేది ప్రతి ఒక్కరికి చాలా అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం అవసరాన్ని గుర్తించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, 1956లోనే నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత యువతరం అంతా కూడా సెల్‌ఫోన్‌లలో లీనమైపోతున్నారని, పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని గాంధీ అన్నారు. మియాపూర్‌లోని శేర్‌లింగంపల్లి నియోజకవర్గం అత్యధిక జనాభా, విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రదేశం. అంతేకాకుండా ఐటీ రంగం బాగా విస్తరించిన ప్రాంతం. అన్ని వర్గాల ప్రజలు ఉన్నటువంటి మియాపూర్‌లో బుక్ ఫెయిర్ పెట్టడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత పాలుపంచుకుని బుక్‌ఫెయిర్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్.. దేశ ఐక్యతకు నిదర్శనం

- ఉగ్రస్థావరాలపై భారత్ దాడి శుభపరిణామం
- పాక్‌లోని ఉగ్రవాదులను ఏరిపారేయాల్సిందే
- కేంద్రం చర్యలకు మద్దతు తెలిపిన రవీందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, మే 8 (జనస్వరం) :** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్‌కు ఆపరేషన్ సింధూర్‌తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పెహల్గామ్‌లో పాక్ చేసిన ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు. మరిన్ని ఉగ్రస్థావరాలను సైతం పాక్‌లో లేకుండా భారత్ చేయాలని కేంద్రాన్ని కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. పుల్వామా, ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు. పర్యాటకులను టార్గెట్ చేసి పెహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. పాక్‌లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఆపరేషన్ సిందూర్ తో ఆగిపోవద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన భద్రతను కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలోనూ ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## భువన్ రిభుకు వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ 'మెడల్ ఆఫ్ ఆనర్' గౌరవం



**హైదరాబాద్, మే 8 (జనస్వరం) :** భారతదేశ న్యాయ రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చిన ప్రముఖ బాలల హక్కుల న్యాయవాది భువన్ రిభు, వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ నుండి 'మెడల్ ఆఫ్ ఆనర్' అవార్డు అందుకున్న తొలి భారతీయ న్యాయవాదిగా నిలిచారు. మే 4 నుండి మే 6 వరకు డొమినికన్ రిపబ్లిక్‌లో జరిగిన వరల్డ్ లా కాంగ్రెస్‌లో 70 దేశాల నుంచి వచ్చిన 1500కు పైగా న్యాయ నిపుణులు, 300 ప్రసంగకర్తల సమక్షంలో ఈ గౌరవాన్ని అందుకున్నారు. భువన్ రిభు రెండు దశాబ్దాలుగా తెలంగాణ సహా ప్రపంచవ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం న్యాయ పరమైన జోక్యంతో పాటు సామాజిక చైతన్యాన్ని%వ% పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద బాలల రక్షణ న్యాయ నెట్‌వర్క్‌గా పేరుగాంచిన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' స్థాపకుడిగా భువన్ రిభు వినిపిస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌లో భాగంగా 10 ఎన్జీఓలు తెలంగాణ రాష్ట్రంలోని 25 జిల్లాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాయి. వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ 1963లో స్థాపించారు. ఇది సర్ విన్స్టన్ చెర్చిల్, నెల్సన్ మాండేలా, రూత్ బేడర్ గిన్స్‌బర్గ్, స్పెయిన్ రాజు ఫెలిప్ వీఐ వంటి ప్రపంచ ప్రముఖులకు గతంలో ఈ గౌరవాన్ని అందించిన ప్రతిష్టాత్మక సంస్థ. ఇప్పుడు భువన్ రిభు ఈ జాబితాలో చేరడం గర్వకారణం. గత 20 ఏళ్లలో భువన్ రిభు భారత సుప్రీంకోర్టు మరియు పలు హైకోర్టుల్లో 60 పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్లు దాఖలు చేసి చారిత్రక తీర్పులు తీసుకువచ్చారు. తెలంగాణలో బాల్య వివాహ నిర్మూలన కోసం ఆయన నేతృత్వంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కార్యాచరణ కొనసాగుతోంది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే వీ (2019-21) ప్రకారం రాష్ట్రంలో బాల్య వివాహాల స్థాయి 23.5 శాతంగా ఉండడం ఆందోళనకరం. అవార్డు అందుకునే సందర్భంగా భువన్ రిభు మాట్లాడుతూ "బాలలు న్యాయం కోసం ఒంటరిగా పోరాడకూడదు. చట్టం వారికి రక్షణ కవచంగా ఉండాలి, న్యాయం వారి హక్కుగా ఉండాలి," అని అభిప్రాయపడ్డారు. ఈ అవార్డును డొమినికన్ రిపబ్లిక్ కార్మిక శాఖ మంత్రి ఎడీ ఒలివారెస్ ఓర్టేగా, వరల్డ్ జ్యూరిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జావియర్ క్రెమాడెస్ అందించారు. మహిళా మంత్రి మైరా జిమెనెజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ్ రెడ్డి




**నల్లమాడ, మే 8 (జనస్వరం) :** మండలంలోని యర్రవంకపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుడి నివాసానికి వెళ్లిన ఆయన, వేణుగోపాల్ తల్లిదండ్రులు నరసప్ప, భార్య లక్ష్మి, కుమారుడు నందకుమార్‌ను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డా. రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, "మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. ప్రభుత్వం ద్వారా, పార్టీ తరపున అందుబాటులో ఉన్న అన్ని సహాయ, సహకారాలను అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, అన్నం లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగన్‌కు ఎంపీ కేశినేని చిన్ని సవాల్

- రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ పై 24 గంటల్లో జగన్ సీబీఐ ఎంక్వైయిరీ కోరాలని డిమాండ్
- లిక్కర్ స్కామ్‌పై సీబీఐ ఎంక్వైయిరీ కోరుతూ లేఖ రాసిన ఎంపీ కేశినేని శివనాథ్
- లిక్కర్ స్కామ్‌ని డైవర్ట్ చేయటానికి జగన్ అండ్ బ్యాచ్ హైదరాబాద్‌లో ప్రణాళికలు
- జగన్ ప్రభుత్వంలోనే జరిగిన భారీ లిక్కర్ స్కామ్
- గత ఆరేళ్లుగా విజయవాడ ఎంపీగా చేసిన ఓ వ్యక్తి జగన్ దగ్గర పాలేరుగా చేరాడు
- జగన్ ఆలోచనలను అమలు చేస్తున్న పాలేరు, దుబాయ్, అమెరికాలో రెండు కంపెనీల ద్వారా డబ్బు తరలించినట్లువచ్చిన వార్తల్ని నిగ్గు తేల్చాలి

**విజయవాడ, మే 8 (జనస్వరం) :** జగన్ పాలనలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకు జగన్‌తో పాటు అక్కడ చేరిన విజయవాడ పాలేరు కలిసి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాదు పది రోజుల క్రితం హైదరాబాద్‌లో జగన్ పాలేరుతో పాటు మరో నలుగురు కలిసి డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు, తనపై బురద చల్లేందుకు వ్యూహారచన చేశారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్‌లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) ఈ రెండు కంపెనీలు ద్వారా డబ్బులు తరలించినట్లు జగన్ తోపాటు ఆయన పాలేరు ఆరోపించారు. అందుకే ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద ఉన్నాయో.. ఎక్కడ ఉన్నాయో తెల్చటంతో పాటు లిక్కర్ స్కామ్ సూత్రదారులెవ్వరో కనిపెట్టేందుకు సీబీఐ విచారణ కోరుతూ ఎంపీ కేశినేని శివనాథ్ సీబీఐ లేఖ రాశారు. అంతే కాదు ఎమ్మెల్యే జగన్ రెడ్డి దమ్ము, దైర్యం వుంటే 24 గంటల్లో సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలని సవాల్ విసిరారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా తనకి లిక్కర్ స్కామ్‌కి సంబంధం ఉందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ ఎంపీ కేశినేని శివనాథ్ గురవారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. తనపై వచ్చిన ఆరోపణలు చేసిన మాజీ ఎంపీ కేశినేని మాజీ ఎంపీ నానిని, జగన్ పాలేరుగా అభివర్ణించారు. అంతే కాదు జగన్‌తోపాటు కేశినేని నాని పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మీడియా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే జగన్ దగ్గర మాజీ ఎంపీ కేశినేని నాని పాలేరుగా పని చేస్తున్నాడు. ఆ పాలేరు చేసే పనులు ఏంటంటే జగన్ ఆలోచనలను అమలు చేయటమన్నారు. అందులో భాగంగానే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. హైదరాబాద్‌లో తన స్థలం, రాజ్ కసిరెడ్డి స్థలం పక్క పక్కనే ఉండేవని, తనకి స్థలంలోకి రాకపోకలు సాగించాలంటే తన స్థలం నుంచే రావాల్సి ఉండటంతో ఇద్దరం కలిసి డెవలప్ చేయటానికి ఒక కంపెనీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2020-21లో నాలుగైదు సార్లు రాజ్ కసిరెడ్డి కలిశాను.. రాజ్ కసిరెడ్డి జగన్‌తో సత్సంబంధాలు కలిగి ఉండటంతో కంపెనీ ప్రారంభించిన ఆరునెలల్లో తనకి కోట్ల రూపాయలు నష్టం కలుగుతున్నా తృణప్రాయం వదిలేసి వచ్చినట్లు తెలిపారు. ఆ రోజు నుంచి ఈ నాటి వరకు రాజ్ కసి రెడ్డితో తనకి ఎలాంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. ఇలాంటి ఆరోపణలు చేయటానికి ప్రధాన కారణం...లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మర్చలటానికి జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న కుట్రగా తెల్చి చెప్పారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో జరిగిన రూ. 3,600 కోట్ల లిక్కర్ స్కామ్‌లో భాగస్వామ్యులు ఎవరనేది అందరికీ అర్ధమవుతున్నపరిస్థితి ఉందన్నారు. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి సుప్రీం కోర్ట్‌లో బెయిల్ నిరాకరణకు గురైన ఆ అధికారి ఆధ్వర్యంలో ఈ లిక్కర్ స్కామ్ జరిగిందనేది వాస్తవమన్నారు. అన్ని దారులు కూడా తాడేపల్లి ప్యాలెస్‌లోని నాలుగవ నెంబర్ గది వైపుకే చూపిస్తున్నాయన్నారు. ఈ నాలుగవ నెంబర్ గదిలోకి నలుగురికే అనుమతి ఉందన్నారు. ఈ లిక్కర్ స్కామ్‌లో వున్న జగన్ దంపతులు ఇద్దరు. సుప్రీం కోర్ట్‌లో బెయిల్ రిజెక్ట్ మాజీ అధికారి, లిక్కర్ స్కామ్ నిందితుడు పోలీస్ కస్టడీలో వున్న రాజ్ కసి రెడ్డికే ఎంట్రీ ఉందన్నారు. ఈ లిక్కర్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మార్చేందుకు పదిరోజుల క్రితం హైదరాబాద్‌లో ఐదుగురుతో ఒక సమావేశం జరిగిందని, అందులో ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, గోవిందప్పతో సహా విజయవాడ పాలేరు కూడా ఉన్నట్టు చెప్పారు. అలాగే విజయవాడ ప్రాంతానికే చెందిన మరో వ్యక్తి కూడా ఉన్నాడని వివరాలు తెలియాల్సి ఉందన్నారు. వీరంతా కలిసి పబ్లిక్ డొమైన్‌లో వున్న నా వివరాలు సేకరించి అసత్య ఆరోపణలు చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలేరు ఎన్నికల ముందే ఈ వివరాలు మీడియాకి చెప్పటం జరిగిందన్నారు. రాజ్ కసిరెడ్డి



తో వున్న ఆ లింకను పట్టుకుని కట్టు కథలు అల్లుతున్నారన్నారు. మాజీ ఎంపీ కేశినేని నాని జగన్‌కి ఐదారు సంవత్సరాల క్రితమే అమ్ముడుపోయి పాలేరుగా మారడన్నారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో కూడా ప్రతినిత్యం జగన్ రెడ్డి మేసేజ్‌లు పంపించి కోవర్ట్‌గా పని చేశాడన్నారు. జగన్ హయంలోనే లిక్కర్ స్కామ్, శాండ్ స్కామ్ జరిగిందని, టీడీపీ ఎంపీగా ఉన్న ఈ జగన్ పాలేరు అప్పుడు ఎందుకు జగన్‌ను నిలదీయ లేదంటూ నిగ్గదీశారు. ఆ రోజు లిక్కర్ స్కామ్‌లో డబ్బులు, ఇసుకలో డబ్బులు తీసుకున్నాడు అందుకే జగన్ అన్యాయాలను నిలదీయలేదన్నారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్‌లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) రెండు కంపెనీలు ద్వారా తను డబ్బులు తరలించినట్లు జగన్‌తో పాటు ఆయన పాలేరు ఆరోపించారు. ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద ఉన్నాయి.. ఎక్కడ ఉన్నాయో తేల్చాలి.. అందుకే తన సీబీఐ ఎంక్వైయిరీ కోరుతూ సీబీఐకి లేఖ రాసినట్లు తెలిపారు. ఈ రెండు కంపెనీలు పాలేరు కంపెనీలా? జగన్ రెడ్డి కంపెనీలా నిగ్గు తేల్చాలన్నారు. జగన్ రెడ్డి లా సూట్ కేసు కంపెనీలు పెట్టే అలవాటు లేదన్నారు. కష్టర్జితంతో పైకి ఎదిగానని తన కుటుంబానికి ఐదారు కంపెనీలు వున్నాయన్నారు. అవన్నీ పబ్లిక్ డోమైన్‌లో ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే జగన్ రెడ్డి లిక్కర్ స్కామ్‌కి రూ.3,600 కోట్లకి సంబంధం లేదనుకుంటే 24 గంటల్లోపు సిఈ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని సవాల్ విసిరారు. ఈ లిక్కర్ స్కామ్ సొమ్ము జగన్ రెడ్డి దగ్గరికి వెళ్లిందనే అందరికీ తెలిసిన విషయమే. దర్యాప్తు ముమ్మరం చేయటంతో నువ్వు నీ అనుచరులతో కలిసి ఆడే డ్రామాలు కట్టిపెట్టాలన్నారు. నీ అనుచరులు పాలేర్లు ఎంత అరిచి గోల చేసిన లాభం లేదని, తాడేపల్లి ప్యాలెస్‌లో నాలుగవ నెంబర్ గదికి డబ్బులు వెళ్లాయన్నారు. తన నిజాయితీ నిరూపించుకునేందుకు సీబీఐ ఎంక్వైయిరీ కోరినట్లు తెలపగ్గా జగన్ రెడ్డికి దమ్ము దైర్యం ఉంటే నా సవాల్ స్వీకరించాలన్నారు. జగన్ పాలేరు చిరంజీవి పార్టీ పెడితే ఆ పార్టీలోకి వెళ్లాడు. పాలేరు వెధవ వేషాలు చూసి పార్టీ నుంచి తప్పించారు. ఈ పాలేరు చిరంజీవి, పవన్ కళ్యాణ్ డబ్బులు తీసుకన్నారని ఆరోపించాడు. ఆ తర్వాత 2019 నుంచి జగన్ రెడ్డికి అమ్ముడై పోయాడన్నారు. జగన్ పాలేరుకి లిక్కర్ స్కామ్ గురించి ముందే తెలుసన్నారు. తాను కరుడుగట్టిన టీడీపీ అభిమానినని చెప్పటంతో పాటు, నేను పార్టీలు మారలేదు.. మారేది లేదు.. నా జీవింతాం టీడీపీలోనే ఉంటా... టీడీపీ నాయకులు, కార్యకర్తలు, విజయవాడ పార్లమెంట్ ప్రజల కోసం కష్టపడతా...అభివృద్ధి కోసం, పరిశ్రమల కోసం, ఉద్యోగాల కోసం, యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు, పాఠశాలల్లో విద్యార్ధులకు నాణ్యమైన విద్య అందించే విధంగా, కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కాదు.. ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. తాను దాక్కునే రకంగా కాదన్నారు.

**శృత దేశం గర్వం అణిచిన ఇండియన్ ఆర్మీ :**
పహల్గాంలో ఉగ్రవాది దాడికి పాల్పడిన ఉగ్రవాద శిబిరాలను దేశ ప్రజలు గర్వపడేలా భారత సైన్యం నేల మట్టం చేసిందని ఎంపీ కేశినేని శివనాథ్ ఇండియన్ ఆర్మీకి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. పహల్గాంలో టూరిస్టులను అతి దారుణంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను వాటి సంస్థ శిబిరాలను నిర్మూలించే విధంగా పాకిస్తాన్ సరిహద్దులోని 9 ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడి దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. దేశాన్ని ముక్కలు చేయాలనుకున్న శత్రు దేశం గర్వం దేశ సైనికులు అణిచి చూపించారన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడి వాటి నాశనం పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఉపశమనంగా వుందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరి ఆకాంక్ష మేరకు ఈ దాడులు జరిగియన్నారు. దేశానికి ఇలాంటి గొప్ప విజయానికి అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సైనిక వీరుల వల్లే దేశం సురక్షితంగా ఉందన్నారు.

## గ్రంధాలయాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తాయి





**పెదపాడు, మే 8 (జనస్వరం) :** గ్రంథాలయాలు విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి, ఆలోచన సరళిని పెంచేందుకు సహాయపడతాయని గ్రంథ పాలకులు దుగ్గిపోగు జాన్ బాబు అన్నారు. గురువారం పెదపాడు శాఖా గ్రంథాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు జనగణమన జాతీయ గీతం రాసిన "రవీంద్రనాథ్ ఠాగూర్" జీవిత చరిత్రను ఆయనకు గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతి లభించిందని, నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసి అని, ఈయన బాల్యంలోనే అనేక పద్యాలు, వ్యాసాలు ప్రచురించారని విపులంగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిగా తెలియపరచి, బాల, బాలికలను చదివిన విభాగంలోని కొన్ని ప్రశ్నలు అడిగారు. అనంతరం మల్లిక్ చెప్పిన పిల్లల హాస్య కథలు లోని "అక్బర్-బీర్బల్ పుస్తకంలోని" అపాయంలో ఉపాయం అనే కథను విద్యార్థులచే చదివించడం, పుస్తక పఠనం చేయించారు. తరువాత విద్యార్థులకు వ్యాయామంలో భాగంగా "షటిల్ ఆట" నేర్పించి ఆడించారు. ఈ కార్యక్రమంలో 28 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నిరుపేదలకు, దళిత ముస్లింలకు ఆర్పీఐ పార్టీ అండగా ఉంటుంది

**ఆర్పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్కే బాబు**



**నెల్లూరు, మే 8 (జనస్వరం) :** నగరంలోని రంగనాయకులపేట రైల్వే గేట్ సమీపంలో నివాసముంటున్న నిరుపేదలను నష్టపరిహారం లేకుండా పునరావాసం కల్పించకుండా తొలగించాలనడం అన్యాయమని, దీని వ్యతిరేకంగా ఆర్పీఐ పార్టీ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా) జిల్లా అధ్యక్షులు ఎస్కే బాబు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన బర్మాషల్ గుంట వీధిలో పర్యటించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్కే బాబు మాట్లాడుతూ, "2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న ప్రజలను నష్టపరిహారం, పునరావాసం లేకుండా గెంటివేయడం చట్ట విరుద్ధం. అధికార హఠంతో ఇళ్లను తొలగిస్తే, ప్రభుత్వ అధికారుల పై న్యాయపోరాటం చేస్తాము" అని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో దళితులు, ముస్లింలు వంటి వెనుకబడిన వర్గాల ప్రజలు గత వంద సంవత్సరాలుగా నివసిస్తూ, బీడీ పనులు, కూలి పనుల ద్వారా జీవనం కొనసాగిస్తున్నారని గుర్తుచేశారు. అంతేగాక, రంగనాయకులపేట రైలు వీధి ప్రాంతంలో నివాసిస్తున్న ప్రతి కుటుంబానికి కనీసం రూ.5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీస్, రైల్వే అధికారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తల మధుసూదన్, దుంపల సుబ్బారావు, ప్రచార కార్యదర్శి ఉప్పల మాలకొండయ్య, సీనియర్ సిటిజన్ కన్వీనర్ నిమ్మల సుబ్బయ్య, వజ్జా సుధాకర తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన రైస్ కార్డులకు నమోదు చేసుకోండి

- కొత్త కార్డులు, మార్పులు-చేర్పులు, చిరునామా మార్చుకోవచ్చు
- సేవలను సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల నుండి పొందవచ్చు
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి

**ఏలూరు, మే 8 (జనస్వరం) :** నూతన రైస్ కార్డులు జారీతోపాటు మార్పులు, చేర్పులకు సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి గురువారం తెలిపారు. నూతన రైస్ కార్డులు జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్నవారిని తొలగించడం, కార్డులను సరెండర్ చేయడం మొత్తం ఆరు రకాల సేవలను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఇందుకోసం సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడిందన్నారు. అదే విధంగా రైస్ కార్డులో తప్పుడు ఆధార్ నెంబర్ సీడింగ్ ను సరిచేసుకునేందుకు అవకాశం కల్పించబడిందన్నారు. జూన్ మాసంలో స్మార్ట్ కార్డు రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదన్నారు. 2024 ఎన్నికల నేపధ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయవల్సిందిగా భారత ఎన్నికల సంఘం గత



ఏడాది మార్చిలో ఆదేశాలు జారీ చేసిందని, తదుపరి ఈకెవైసి తప్పనిసరిగా నమోదు చేయాలని సుప్రిం కోర్డు జారీచేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయందన్నారు. అయితే ఇప్పటివరకు 94.4 శాతం మేర ఈకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపధ్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు మరియు 80 సంవత్సరాలు పైపడిన వారికి ఈకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెలుసుబాటు కల్పించడంతో సుమారు 6,45,765 మందికి ఈకెవైసి చేయడం జరగలేదన్నారు. అదే విధంగా ఇప్పటికే 3.94 లక్షల మంది తమ రైస్ కార్డులో మార్పులు, చేర్పుల కోసం నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రైస్ కార్డులను జారీచేయడం జరుగుతుందన్నారు. ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలు అన్ని ఉంటాయని ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపిస్తాయని డేటా బేస్‌కు ఈ కార్డును లింక్ చేయడంవల్ల సిస్టంలో ఆటోమేటిక్‌గా డేటా కూడా అప్‌డేట్ అవ్వడం జరుగుతుందన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే 6 నెలల రేషన్ వివరాలు తెలుస్తాయన్నారు. స్మార్ట్ కార్డుతో దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఏలూరు జిల్లాలో మొత్తం 6,20,146 రైస్ కార్డులు ఉన్నాయని ఈ కార్డుల ద్వారా దాదాపు 17,31,461 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 16,15,078 మంది ఈకెవైసి పూర్తయిందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు, 80 సంవత్సరాలు పైపడిన వారికి ఈకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెలుసుబాటు కల్పించడంతో సుమారు 25,030 మందికి ఈకెవైసి చేయడం జరగలేదన్నారు.

## రైతుల పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తేవాలి

- అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం హామీ అమలు చేయాలి
- 20న రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలు



**ఉంగుటూరు (కైకరం) మే 8 (జనస్వరం) :** కేంద్ర ప్రభుత్వం రైతుల పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తేవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం కైకరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 20న దేశవ్యాప్తంగా కార్మికులు సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నారని, ఈ సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతాల్లో రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల పరం చేస్తోందని విమర్శించారు. ఆ దేశ రైతాంగం అశేష త్యాగాలతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయించగలిగిందని గుర్తు చేశారు. రైతులకు క్షమాపణ చెప్పి మోడీ ప్రభుత్వం రద్దు చేసిన చట్టాల స్థానంలో దొడ్డిదారిన డిజిటల్ అగ్రి మిషన్, నేషనల్ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్, బహుళ సహకార సంస్థల చట్టం పేరుతో కొత్త చట్టాలు తీసుకురావడం దుర్మార్గమని విమర్శించారు. వ్యవసాయ కార్పొరేటీకరణ విధానాలు ఆపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రైతులందరికీ వెంటనే అందించాలని కోరారు. నూతన కౌలు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని కోరారు. భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలన్నారు. ఈనెల 20న జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు**



**పులివెందుల, మే 8 (జనస్వరం) :** అన్నమయ్య జిల్లాలో ఈ నెల 12 నుంచి 20 వ తేది వరకు ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు ఇంటర్మీడియట్, జిల్లా విద్యా శాఖ కమిటీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో మొత్తం 13,978 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఈ నెల 12 నుంచి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 9 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గంటల వరకు పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున పరీక్షకు హాజరు విద్యార్థిని విద్యార్థులు నిర్ణిత సమయంలోగా పరీక్షా కేంద్రానికి రావాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాలలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నా పత్రాలను భద్రపరిచిన స్టోరేజ్ పాయింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. అలాగే పరీక్షలు జరిగే రోజు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సందర్భంలో కూడా డిజిటల్ ఇన్స్ట్రుమెంట్స్ (electronic devices) లేదా మొబైల్ ఫోన్స్ అనుమతించబడవు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎటువంటి సందర్భంలో మొబైల్ ఫోన్స్ తీసుకొని రాకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఎవరైనా విద్యార్థులు అస్వస్థకు గురైన ప్రాథమిక చికిత్స అందించేలా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డిఈఓ, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి సీఎం చంద్రబాబు సంకల్పం

- ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ మేర కాలువ పనులకు రూ.3,873 కోట్లు కేటాయింపు
- కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు పెరగనున్న నీటి సామర్థ్యం
- 5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు..వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత టీడీపీ హాయంలో హంద్రీనీవా ప్రాజెక్టుపై రూ.4 వేల కోట్లుపైగా ఖర్చు...
- కూటమి ప్రభుత్వంలో మళ్లీ శరవేగంగా పనులు
- అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో రేపు ప్రాజెక్టు పనుల పరిశీలించనున్న సీఎం చంద్రబాబు

**అమరావతి, మే 8 (జనస్వరం) :** రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి.. త్వరిత గతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు నిర్మాణం పనులను స్వయంగా పర్యవేక్షించేందుకు ముఖ్యమంత్రి శుక్రవారం అనంతపురం జిల్లా, ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అక్కడ పనులను పరిశీలించి.. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 2014లో టీడీపీ ప్రభుత్వ హయాంలో వేగంగా పనులు చేపట్టినా.. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం ప్రాజెక్టుపై తీవ్ర నిర్లక్ష్యం చూపించింది. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నాశనం చేసినట్టుగానే హెచ్ఎన్ఎస్ఎస్‌ను కూడా పక్కన పెట్టేసింది. కాలువ విస్తరణ, లైనింగ్‌కు సంబంధించి ఎలాంటి పనులు చేయలేదు. రాయలసీమ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత ప్రయోజనమో తెలిసి కూడా పట్టించుకోలేదు. 2024లో హెచ్ఎన్ఎస్ఎస్‌కు పట్టిన గ్రహణం తొలిగిపోయింది. కూటమి విజయంతో ఈ ప్రాజెక్టు పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. దశాబ్దాల ఆకాంక్ష త్వరలోనే సాకారం కానుంది. కూటమి ప్రభుత్వం రాగానే హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ – వెడల్పు పనులకు సీఎం పరిపాలనా అనుమతులిచ్చి పట్టాలెక్కించారు. 2025 జూన్ నాటికి ఫేజ్–1 పూర్తయ్యేలా ముఖ్యమంత్రి అధికారులకు ఇప్పటికే లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనిలో భాగంగా కొద్దినెలలుగా పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి.

**2014 – 2019 మధ్య కాలంలో :**

2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల పాటు హంద్రీనీవా ప్రాజెక్టు పనులు శరవేగంగా జరిగాయి. ప్రాజెక్టు సామర్థ్యానికి తగ్గట్టు కాలువలు లేకపోవడంతో డిజైన్‌లో మార్పు చేసి హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువను వెడల్పు చేయాలని అప్పట్లో సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. కాలువను వెడల్పు చేసే పనులు ఏప్రిల్ 2017లో చేపట్టారు. గొల్లపల్లి రిజర్వాయర్, మడకశిర బ్రాంచ్ కాలువ పనులు 2016–17లో పూర్తయ్యాయి. కియా పరిశ్రమలకు నాడు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచే నీరివ్వడం జరిగింది. చెర్లోపల్లి, మారాల రిజర్వాయర్లు 2018–19లో పూర్తయ్యాయి. 2019లో మొదటిసారిగా ఎంబీసీ, పీబీసీకి నీరు విడుదల చేశారు.

**ఈ 5 నెలల్లో పనుల్లో పురోగతి :**

హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువ, పుంగనూరు బ్రాంచ్ కాలువ లైనింగ్ పనులకు పరిపాలనా అనుమతులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంజూరు చేసింది. మొదట కాలువలకు లైనింగ్ లేకుండా నిర్మించడంతో గరిష్ట ప్రవాహం కేవలం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండేది. 3850 క్యూసెక్కుల సామర్థ్యం కలిగేలా... కాలువలను విస్తరించి, లైనింగ్ పనులు చేపట్టారు. 5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు జరిగాయి. వచ్చే నెలకల్లా మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నారు. ఫేజ్–2 కాలువల (పుంగనూరు,కుప్పం బ్రాంచ్‌లు) పనులు వేగంగా జరుగుతున్నాయి. పాడెర, మడకశిర, కుప్పం వంటి ప్రాంతాలకు నీరు చేరేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారు.

**మొత్తం రూ.3,873 కోట్లతో పనులు :**

హంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్–1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్–2 కింద రూ.1,256 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ (Km 216 - Km 400), పుంగనూరు బ్రాంచ్ కాలువ (Km 0.00 - Km 75) పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ (Km 75 - Km 207) పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు. ఇప్పటివరకు 15 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రూ.197 కోట్లతో కుప్పం బ్రాంచ్ కాలువ పనులు ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించగా, ఇప్పటివరకు 40 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. ఫేజ్ 2 పూర్తయితే మెయిన్ కెనాల్ నుంచి 2,520 క్యూసెక్కులు, పీబీసీ నుంచి 840 క్యూసెక్కులు నీటి సరఫరాకు వీలవుతుంది. హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కాలువకు సంబంధించి రూ.590 కోట్లతో 400 కి.మీ నుంచి 490 కి.మీ వరకు లైనింగ్ పనులకు, అలాగే రూ.291 కోట్లతో 490 కి.మీ నుంచి 554 కి.మీ వరకు లైనింగ్ పనులకు, నీవా కాలువకు సంబంధించి రూ.362 కోట్లతో 0 కి.మీ నుంచి 123 కి.మీ వరకు పనులు చేపట్టాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు లక్ష్యం :

ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్–1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్–2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు పనుల రేపు స్వయంగా పరిశీలించి ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు.


## ఆదర్శ రైతు.. మంత్రి నిమ్మల రామానాయుడు

- దాళ్వా సాగులో ఎకరానికి 65 బస్తాల అధిక దిగుబడి
- సొంత పొలం సాగులో మంత్రికి అద్భుత ఫలితాలు



**పాలకొల్లు, మే 8 (జనస్వరం) :** రైతు బిడ్డగా వ్యవసాయం గురించి, రైతుల కష్టాల గురించి సమ స్తం తెలిసిన మంత్రి రామానాయుడు, నేడు ఆదర్శ రైతుగా నిలిచారు. ఆయన స్వంత పొలంలో దాల్వా వరి సాగులో ఎకరానికి 65 బస్తాలు అధిక దిగుబడులు సాధించి వైస్‌గా తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. అతి తక్కువ పెట్టుబడులతో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలతో మంత్రి అధిక దిగుబడి సాధించినట్లు పాలకొల్లు వ్యవ సాయ సహాయ సంచాలకురాలు అడ్డాల పార్వతి, పాలకొల్లు మండల వ్యవసాయ అధికారి కే రాజ శేఖర్‌లు తెలిపారు. పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరువురి వివరాలను వెల్లడించారు. పాలకొల్లు మండలం ఆగర్తి పాలెం గ్రామంలో మంత్రి రామానాయుడు తన ఆరు ఎకరాల విస్తీర్ణంలో వరి పి.ఆర్ 126 సన్న రకం (గ్రేడ్ ఏ) దాల్వా సాగు చేశారు. ఎకరానికి 65 బస్తాలు చొప్పున ఆరెకరాల్లో 390 బస్తాలు దిగుబడి సాధించారు మంత్రి రామానాయుడు. అతి తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను తీర్చడంలో అనునిత్యం బిజీగా ఉండే రామానాయుడు, కీలకమైన జల వనరుల శాఖ మంత్రిగా ఒత్తిడితో ఉన్నప్పటికీ, వారంలో, తన పాలకొల్లు నియోజకవర్గంలో రెండు రోజులు మాత్రమే ఉంటారనే విషయం అందరికీ తెలిసినదే. తాను ఒక మంత్రిని అనే అహంభావం లేకుండా, తనకున్న ఆ కొద్దిపాటి సమయాన్ని తన స్వంత వ్యవసాయంపై పెట్టారు. తీరిక దొరికినప్పుడల్లా తన పొలానికి వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. నాట్లు వేయడం దగ్గర నుంచి కలుపు తీయడం, ఎరువులు వేయడం, పురుగుమందులు చల్లడం ఇలా ప్రతి పనిలోనూ వ్యవసాయ కూలీలతో కలిసి మేమేకమయ్యేవారు. పంటకు కావలసిన యాజమాన్య పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్య సంరక్షణ చర్యలు తీసుకోవ డం వంటివి చేశారు. ఎక్కడ పోల్లు గింజలు లేకుండా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకున్నారు. సకాలంలో నారు పోసి నాట్లు వేయడం, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులు, పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు, నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు మురుగునీరు బయటికి తీసి పిలక దశలో చేనును ఆరబెట్టడం ద్వారా పైరు, వేర్లకు గాలి వెళ్తురు బాగా తగలడం, అధికంగా పిలకలు మొలవడం వంటివి అధిక దిగుబడులకు సాధ్యమైంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ అధిక దిగుబడులతో మంచి ఫలితాలు సాధించారు. ప్రతి రైతు ఈ విధంగా వ్యవసాయంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనపరిస్తే మంచి దిగు బడులు పొందవచ్చునని ఏడీఈ పార్వతి, ఏడి రాజశేఖర్‌లు తెలిపారు. ఆదర్శ రైతుగా నిలిచిన మంత్రి రామానాయుడును వ్యవసాయ శాఖ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పార్వతి తెలిపారు.

## ఘనంగా రామాలయంలో వైశాఖ మాసోత్సవం



**నంద్యాల, మే 8 (జనస్వరం) :** పట్టణంలోని సంజీవ్ నగర్‌లో వెలసిన శ్రీ కోదండ రామాలయము ఈ వైశాఖ మాసంలో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు స్వర్ణోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 28, 29, 30 తేదీల్లో మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. గురువారం ఏకాదశి తిథి సందర్భంగా రామాలయంలో ఏర్పాటు చేసిన కళాకర్షణ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. గర్భగుడి గోపురాలపై ఉన్న దేవతా శిఖరాల కలశములలో నిక్షిప్తమైన శక్తిని, మంత్రోచ్చారణలతో నూతన కలశములలో ఆహ్వానించి, మహా కుంభాభిషేకానికి సిద్ధం చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమం శ్రీ భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో, పుష్పగిరి పీఠాధిపతులు వారి శిష్య బృందానికి చెందిన శ్రీ శ్రీనివాస శర్మ నేతృత్వంలో ఘనంగా సాగింది. ఉదయం 7 గంటల నుంచి కలశారాధన, హోమములు, మంత్రపుష్పం తదితర శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించగా, విస్తృతంగా భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించి వారిని సత్కరించారు. పట్టణం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు, స్వర్ణోత్సవ వేడుకలకు ప్రత్యేకమైన వైభవం చేకూర్చారు. సమాజం నిర్వాహకులు మాట్లాడుతూ, "సంస్థాపకులు ప్రారంభించిన శ్రీ కోదండ రామాలయ చరిత్రలో ఇది ఒక గొప్ప ఘట్టం. భవిష్యత్తులో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు సంకల్ప బద్ధంగా ఉన్నాము" అని తెలిపారు.

## సాక్షి ఎడిటర్ ఇంట్లో తనిఖీలు సరికాదు



**జగ్గంపేట, మే 8 (జనస్వరం) :** సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసంలో ఎలాంటి సెర్చ్ వారెంట్‌లు లేకుండా పోలీసులు తనిఖీలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం జగ్గంపేటలో పాత్రికేయులు ఆందోళన నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసుల వైఖరిని ఖండించి జగ్గంపేట తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు నేదురు శ్రీధర్, బుదిరెడ్డి దుర్గారావు, అడపా శ్రీనివాస్, సుంకర శ్రీనివాసరావు, తోలేటి బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లులో ప్రపంచ తలసేమియా డే




**పాలకొల్లు, మే 8 (జనస్వరం) :** ప్రపంచ తలసేమియా డేను, పాలకొల్లులో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రాడీపేట బైపాస్ రోడ్‌లో ఉన్న ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్‌లో పలువురు తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తం, అవసరమైన ఫిల్టర్ సెట్‌లను అందజేశారు. నర్సాపురం ప్రాంతానికి చెందిన డి.మేరీ వయసు (23), మల్లిపూడి గ్రామానికి చెందిన పాముల పూర్ణ సత్యసాయి (15), వీరివురికి అవసరమైన రక్తాన్ని, ఫిల్టర్ సెట్ లను ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్ ఈడుపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వరరావు, రూరల్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు సొలస సుబ్బారావు గార్ల చేతులమీదుగా బాధితులకు అందచేశారు. ఈ సందర్భంగా తులా రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి అత్యంత ప్రమాదకరమైన వ్యాధని ఇది చిన్నపిల్లలకు బాల్యంలోనే జన్య లోపం కారణంగా వచ్చే వ్యాధిని దీనికి ప్రతి 15 రోజులకు, నెల రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవడం తప్ప మరొక మార్గం లేదని, ఇది వచ్చిన వారు జీవితాంతం కూడా రక్తం ఎక్కించుకోవడం ద్వారానే జీవనం సాగిస్తుంటారన్నారు. ఒక్కొక్కసారి ప్రాణాలు పోయే పరిస్థితి కూడా ఉంటుందని, రక్తదాతలు అందరూ ముందుకు వచ్చి వీరికి అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సంవత్సరం నుండి 5 మంది తలసేమియా బాధితులను దత్తత తీసుకొని వారికి అవసరమైనటువంటి రక్తాన్ని, ఫిల్టర్ సెట్‌ను ఎప్పటికప్పుడు అందజేయడం ఎంతో అభినందనీయమని, ఈరోజు బాధితులకు రక్తం ఇవ్వడానికి ముందు వచ్చిన మినిమించిలిపాడు గ్రామానికి చెందిన కె చంద్రశేఖర్ మంగరాజులు గొప్ప మనసు చాటుకున్నారని మరింత మంది దాతలు కూడా ముందుకు వచ్చి వీరికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపద్బాంధవుడు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు ఈడుపల్లి శ్రీధర్, కడలి సతీష్, రూరల్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు కోనపరెడ్డి సుబ్బారావు గారు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం





**పులివెందుల, మే 8 (జనస్వరం) :** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన వైఎస్సార్ కడప జిల్లా పెండ్లిమర్రి మండలం కొత్తూరు వద్ద గురువారం చోటు చేసుకుంది. పులివెందుల నియోజకవర్గం వేంపల్లికి చెందిన బాలయ్య, మల్లికార్జున అలాగే అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ఒక వ్యక్తి కలిసి బైకుపై కడపకు బయలుదేరారు. కొత్తూరు వద్దకు రాగానే కడప వైపు నుంచి వస్తున్న కంటైనర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోగా మరో వ్యక్తి వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు





**దెందులూరు, మే 8 (జనస్వరం) :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం సముపార్జించుకోవాలని పోతునూరు గ్రంథ పాలకులు గురిందపల్లి రాంబాబు అన్నారు. గురువారం పోతునూరు శాఖ గ్రంథాలయం నందు ఉచిత వేసవి శిబిరంలో భాగంగా విద్యార్థులకు చదివించడం, నీతి కథలు చెప్పించడంతోపాటు, క్యారం బోర్డ్స్, ఖోఖో వంటి ఆటలు ఆడించారు. తదుపరి విద్యార్థులకు స్నాక్స్ అందించారు. ఈ కార్యక్రమం గ్రంథ పాలకులు గురిందపల్లి రాంబాబు ఆధ్వర్యంలో జరిగాయి.

## అచ్చుతాపురంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అవగాహన సదస్సు



**అచ్చుతాపురం, మే 8 (జనస్వరం) :** మండలంలోని ఎస్‌కేఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో నాలుగు మండలాల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీన్) ద్వారా పేదలకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజలకు తాగునీరు అందించేందుకు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పేదలకు సామాజిక భద్రతను అందించేందుకు ఆసరా పెన్షన్‌లను మంజూరు చేస్తున్నామని, అలాగే అసంఘటిత కార్మికుల కుటుంబాలకు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు చంద్రన్న బీమా ద్వారా ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వెల్లడించారు. ఇతర పథకాల క్రమంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన వర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో సాధికారత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ శాఖ ద్వారా అనేక పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ అవగాహన సదస్సులో అధికారులు, నాలుగు మండలాలకు చెందిన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించబడింది.

### యలమంచిలిలో మహిళలకు స్వయం ఉపాధి లక్ష్యంగా

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**యలమంచిలి, మే 8 (జనస్వరం) :** నియోజకవర్గంలోని లైన్ కొత్తూరు గ్రామంలో గురువారం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, బీసీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో మహిళల సంరక్షణను లక్ష్యంగా చేసుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక భాగంగా మారిందని, ఈ దిశగా పలు ప్రాంతాల్లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించామన్నారు. మహిళలకు వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 90 రోజుల పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణా కేంద్రాలు మున్ముందు మరిన్ని ప్రాంతాల్లో ప్రారంభించనున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆర్థిక సాయం



**ఓడిచెరువు, మే 8 (జనస్వరం) :** ఓడిసి మండలం దబురువారి పల్లిలో ఉత్తమ్మ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే జంబులవాండ్ల పల్లి గ్రామంలో ఆర్టీసీ డ్రైవర్ జయచంద్ర, వారి కుటుంబ సభ్యులు తిరుపతిలో యాక్సిడెంట్‌కు గురై జయచంద్ర మనవరాలు హరిప్రియ (11)అక్కడకక్కడే మృతి చెందగా మిగతా కుటుంబ సభ్యులు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయం అందజేశారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదు

- ప్రజాధనానికి అధికారులూ, పాలకులు జవాబుదారీగా ఉండాలి
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు పాలనలో చూపిస్తున్న పారదర్శత క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత పరిపాలనా విభాగంపై ఉంది
- శ్రీనివాసరావుతోటలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మే 8 (జనస్వరం) :** అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేది లేదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు నియమ నిబంధనల ప్రకారం పనులు చేయాలని, అభివృద్ధి పనుల్లో డొల్లతనం కనిపిస్తే అత్యున్నత స్థాయి విచారణ కోరతామన్నారు. గురువారం శ్రీనివాసరావుతోటలో జరుగుతున్న సీసీ డ్రైన్ పనులను అయన పరిశీలించారు. గత ప్రభుత్వంలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో భారీ అవినీతి జరిగిందని దీంతో నాసిరకం రోడ్లు, డ్రైన్లు నిర్మించారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో అలా జరగటానికి వీలులేదన్నారు. అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరిగాయని నిరూపితమైతే క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా వెనుకాడమన్నారు. క్వాలిటీ కంట్రోల్ బోర్డు అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని అయన కోరారు. ప్రజా ధనానికి అధికారులు, పాలకులు జవాబుదారీగా ఉండాల్సిందేనన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు తమ పరిపాలనలో చూపిస్తున్న పారదర్శకత క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాల్సిన గురుతర బాధ్యత పరిపాలనా విభాగంపై ఉందని ఆళ్ళ హరి అన్నారు.

# ఏపీలో ఎల్జీ అడుగు

- రూ.5 వేల కోట్లతో భారీ పరిశ్రమ ఏర్పాటు
- శ్రీసిటీలో యూనిట్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- రాష్ట్ర భవిష్యత్‌కు పునాదులు.. ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా ఏపీ
- మేడిన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ వరల్డ్ వరకు జైత్రయాత్ర
- యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం: లోకేశ్
- చంద్రబాబు సహకారంతో ఏపీకి కొరియా కంపెనీలు
- గతంలో కియ, ఇప్పుడు ఎల్జీ రాక: కొరియా రాయబారి
- తయారీ పరిశ్రమలకు హబ్‌గా ఏపీకి ఇది ప్రారంభం: సీఎం



**సత్యవేడు/అమరావతి, మే 8 (జనస్వరం) :** అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారుతోంది. ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్జీ.. దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో భారీ పరిశ్రమ స్థాపించడానికి శ్రీకారం చుట్టింది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఆ కొరియా సంస్థ రూ. 5 వేల కోట్లకుపైగా పెట్టుబడితో పరిశ్రమను నిర్మిస్తోంది. దీనికి గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ప్రతి ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్స్ పవర్ హౌస్‌గా మార్చేందుకు తమ ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. ఇవాళ తాము ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాకుండా, ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నామని అన్నారు. రాష్ట్రంతో పాటు దేశ పారిశ్రామిక అభివృద్ధి, సాంకేతిక పురోగతిలో ఈ శంకుస్థాపన ఓ మైలురాయి అని అభివర్ణించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడ్డాక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానంతో ఏర్పాటవుతున్న తొలి పరిశ్రమ ఎల్జీయేనని చెప్పారు. ఏపీని ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచ స్థాయి కేంద్రంగా మార్చాలనే తమ ఆశయాన్ని ఎల్జీ సంస్థ ముందుకు తీసుకువెళుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతోందన్నారు. మేడిన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకూ రాష్ట్ర జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. ఏపీ భవిష్యత్తుపై చంద్రబాబు నిబద్ధతతకు ఈ పరిణామాలు అద్దంపడుతున్నాయని చెప్పారు. భారత్‌లో కొరియా రాయబారి లీ సియాంగ్ మాట్లాడుతూ, గతంలో సీఎం చంద్రబాబు సహకారంతో ఏపీలో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైందని, ఇపుడు ఎల్జీ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హాంగ్ జు జియోన్, ఆ సంస్థ హోమ్ సొల్యూషన్స్ సీఈవో జేచియోల్ లియు, ఎకో సొల్యూషన్స్ సీఈవో జే సంగ్‌లీ, సత్యవేడు, శ్రీకాళహస్తి, నగరి, చంద్రగిరి ఎమ్మెల్యేలు కోనేటి ఆదిమూలం, బొజ్జల సుధీర్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, పులివర్తి నాని, సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ జి.శ్రీనివాసులు, రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి కాటమనేని భాస్కర్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త కిశోర్, కాన్సులేట్ జనరల్ (ఏపీ, తెలంగాణ) చుక్కపల్లి సురేష్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, శ్రీసిటీ ప్రతినిధులు, పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**సంప్రదాయం పాటించిన కొరియన్లు :**
భూమిపూజ కార్యక్రమం సందర్భంగా ఎల్జీ పరిశ్రమ కొరియన్ ప్రతినిధులు షూస్ ధరించే భూమిపూజ జరుగుతున్న ప్రదేశానికి వచ్చారు. అది గమనించిన మంత్రి లోకేశ్ ఆ షూస్ తీసేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. హిందూ సంప్రదాయాన్ని పాటిస్తూ కొరియన్ ప్రతినిధులు తమ షూస్ తీసేసి భూమిపూజలో పాల్గొన్నారు.

**రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కొత్త అధ్యాయం: సీఎం చంద్రబాబు**
ఎల్జీ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రాష్ట్రానికి రావడం చాలా సంతోషాన్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో ఇది కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించనుందని తెలిపారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ సంస్థ రూ. 5,800 కోట్ల పెట్టుబడితో 2,500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు. ఏపీ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుకావడానికి ఇది ప్రారంభమన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు 100 శాతం ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

**దేశంలో మూడో ప్రాజెక్ట్ :**
శ్రీసిటీలో ప్రారంభమయ్యే ప్లాంట్‌కు ఎల్జీకి మూడోది. దేశంలో నోయిడా, పుణెల్లో ఆ సంస్థకు మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఉన్నాయి. శ్రీసిటీలో ఎల్జీకి 247 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఇక్కడ నిర్మిస్తున్న ప్లాంట్‌లో ఏటా 15 లక్షల ఏసీలు, 8 లక్షల రిఫ్రిజిరేటర్లు, 8.5 లక్షల వాషింగ్ మెషీన్లు, 20 లక్షల ఏసీ కంప్రెసర్లు ఉత్పత్తి కానున్నాయి. వచ్చే ఏడాది ఆఖరుకు ఇక్కడ ఉత్పత్తి ప్రారంభమవుతుందని భావిస్తున్నారు. 2029 నాటికి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.

# వైభవోపేతంగా మీసాల స్వామి దివ్యకళ్యాణమహోత్సవం













**అన్నవరం, మే 8 (జనస్వరం) :** శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారికి అనంత లక్ష్మీ సత్యవతి దేవీ అమ్మవారికి రత్నగిరిపై గురువారం రాత్రి గం 9.30 ని.లకు లోకకళ్యాణార్థం, భక్త జన సంరక్షణార్థం దివ్యకళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ఈ ఓ వీర్ల సుబ్బారావు, చైర్మన్ ఐ.వి.రోహిత్‌లు కళ్యాణమహోత్సవానికి తరలివచ్చిన ప్రజాప్రతినిధులకు సాదర స్వాగతం పలికారు. కళ్యాణానికి తరలివచ్చే భక్తులకోసం దేవస్థానం తరపున ఉచితంగా బస్సులను ఏర్పాటుచేయడంతో పెద్ద ఎత్తున అన్నవరం పరిసర గ్రామాల నుండీ ప్రజలు, మహిళలు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం స్వామివారి భంగీ ప్రసాదంతో పాటు కళ్యాణ అక్షింతలతో కూడిన ప్యాకెట్‌లను పడమర గోపురం, రామాలయం ఎదురుగా టికెట్ కౌంటర్, ప్రసాదం ఇచ్చే కౌంటర్ల వద్ద భక్తులకు అందజేశారు. స్వామి వారి కళ్యాణ సమయంలో ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఓ.ఎ. ఈ.ఓ కావాలని ఉల్లంఘించి అవమానపరిచాడని ఎమ్మెల్సీ అనంతబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అవమానపరిచేలా ప్రవర్తించిన ఎఈఓ వ్యవహారశైలిపై రెండు రోజులలో రత్నగిరి వచ్చి ఈఓ దగ్గర తెలుస్తానని అనంత బాబు హెచ్చరిక ధోరణిలో తెలిపారు.

# సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా బీ బాబ్జి ఎన్నిక



**యలమంచిలి, మే 8 (జనస్వరం) :** సీపీఐ అనకాపల్లి జిల్లా రెండవ మహాసభలు మే 5, 6, 7 తేదీలలో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో అనేక తీర్మానాలకు తోడు, కొత్త జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్న బీ బాబ్జి సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా ఎన్నిక కావడం స్థానిక పార్టీ నాయకుల్లో హర్షాన్ని కలిగించింది. జిల్లా సమితి సభ్యుడిగా ఎన్నికైన అనంతరం బాబ్జి మాట్లాడారు. నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తక్షణమే సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, కూటమి ప్రభుత్వం "సూపర్ సిక్స్" హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అధికారంలోకి రాకముందు ఒక మాట, వచ్చాక మరో మాట మాట్లాడి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాలు, ఎక్కువకాలం అధికారంలో ఉండలేవని బాబ్జి హెచ్చరించారు. ప్రజల్లో పెరిగిపోతున్న ఆగ్రహం వల్ల త్వరలోనే తిరుగుబాటు తప్పదని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని బాబ్జి స్పష్టం చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి భూమిపూజ



**పులివెందుల, మే 8 (జనస్వరం) :** ఉమ్మడి కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని ఇందిరా నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు గురువారం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇందిరానగర్ అభివృద్ధిని గాలికి వదిలేసిన పరిస్థితి ఉందని, కొత్తగా స్థిరపడిన ప్రజలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. "ఇక్కడ ఓట్లు రావు అన్న దృష్టితో అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చేశారు. మేము అలాంటి వివక్షను చూపకుండా సమగ్ర ప్రణాళికతో ఇందిరానగర్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం," అని ఎమ్మెల్యే అన్నారు. అలాగే, ఇందిరానగర్ లో మరో ఐదు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైపులైన్ వంటి మౌలిక వసతుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని ప్రకటించారు. అనంతరం స్థానిక ప్రజలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని, ప్రతిష్టంభిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

# "ఆపరేషన్ సింధూర" భారతదేశం ధైర్య సాహసాలకు నిదర్శనం




**గుడివాడ, మే 8 (జనస్వరం) :** దేశం గర్వించదగిన "ఆపరేషన్ సింధూర" విజయాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం, ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన గుడివాడ నియోజకవర్గ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ నేతృత్వం వహించారు. టౌన్ కమిటీ నాయకులు, వార్డ్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ, "ఆపరేషన్ సింధూర" విజయవంతంగా పూర్తి కావడం భారత దేశం ధైర్య సాహసాలకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత సైన్యం ప్రదర్శించిన వీరత్వం, పాకిస్తాన్ కుట్రలకు గట్టి సమాధానం ఇచ్చిందని పేర్కొన్నారు. భారత ఆర్మీకి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా వీరులకు జనసేన సంపూర్ణ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, కోసూరి ఆంజనేయులు, సుంకర వెంకట్, గుండు వెంకట్రావు, షరీఫ్, కిరణ్, విశ్వేశ్వరరావు తదితర నేతలు పాల్గొన్నారు. అలాగే వీర మహిళలు కళ్యాణి, సౌమ్య, శిరీషలు కూడా పాల్గొని భారత సైన్యానికి మద్దతు ప్రకటించారు. జనసేన పార్టీ గుడివాడ నియోజకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం దేశభక్తి భావాలను గాంభీర్యంగా ప్రతిబింబించింది.

# కుక్కునూరులో ఎన్డీయే కూటమి సమీక్షా సమావేశం

**ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల వినతులు స్వీకరణ**



**కుక్కునూరు/బర్రింకలపాడు, మే 8 (జనస్వరం) :** మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుండి ప్రత్యక్షంగా వినతిపత్రాలు స్వీకరించారు. మండలంలోని అన్ని పంచాయతీల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అధికారుల పనితీరుపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారుల వివరాలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం శతప్రతిశతం నిబద్ధత కనబరిచిందని, నిర్వాసితుల ముఖాల్లో ఆనందాన్ని నింపినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ఐదేళ్లలో కేవలం రూ.50 లక్షల అభివృద్ధి చేసినంత పని, కూటమి ప్రభుత్వం వచ్చి ఒకే ఏడాదిలోనే కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేసిందన్నారు. పోలవరం నిర్వాసితులకు చెందిన సుమారు 2944 కుటుంబాల్లో 2785 మందికి ఇప్పటికే నష్టపరిహారం అందించామని, మిగిలిన 158 కుటుంబాలకు త్వరలో నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వరదలు వచ్చే నాటికి సురక్షిత ప్రాంతాలకు తరలింపును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి :**
సమావేశంలో మాట్లాడుతూ, కుక్కునూరు మండల పరిధిలోని అధికారులు స్థానికంగా నివసించాలని, ప్రజలకు అందుబాటులో ఉండకపోతే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. పరిపాలనా సౌలభ్యం కోసం అధికారులు మండల కేంద్రాల్లో ఉండాలని ఆదేశించారు. ప్రజలు అధికారులపై చేస్తున్న ఫిర్యాదులను గమనించి తగిన చర్యలు తీసుకోవడానికి ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయబోమని చెప్పారు. ఈ సమావేశంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్, కుక్కునూరు జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్ ములిసెట్టి యుగంధర్, వేలేరుపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ గణేశుల ఆదినారాయణ, బీజేపీ మండల పార్టీ ప్రెసిడెంట్ తూము వెంకన్న, టీడీపీ మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, అలాగే కూటమి నాయకులు మంత్రి గోపాలకృష్ణ, వెంకన్న బాబు, సాంద్ర రవి ప్రసాద్, చల్లా కోటి, గాడిద వెంకటేశ్వర్లు, మద్దుల రాఘవ, ఆవుల శ్రీనివాస్, అమరవరపు సాయి, పొదిళ్ల ధనస్వామి, పరిటాల గణేష్, కుంజ భద్రం, సత్యనారాయణ, నరేంద్ర రాజు, పిచ్చుక హరిబాబు, రామకృష్ణ, గంజి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**నారాయణపురం (ఉంగుటూరు), మే 8 (జనస్వరం) :** ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, రాజశ్యామల, గరుడ, ఆంజనేయ, వినాయక ఆలయాల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, వసంత కుమారి స్వయంగా పాల్గొని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించారు. అదే సందర్భంగా శ్రీ సమేత వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కూడా పత్సమట్ల భీమరాజు, స్వాతి లక్ష్మి వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రఘోషల మధ్య, సంపూర్ణంగా శాస్త్రబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత స్వామి వారికి కళ్యాణ మహోత్సవం, అన్న సమారాధన నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొని పుణ్యప్రాప్తిని పొందారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు. స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణపురం గ్రామమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.